# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 23-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 45 పేజీలు:6 వెల: రూ.1/-


## భారీగా విరిగిపడిన కొండచరియలు హడలెత్తిన వాహనదారులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: కొండచరియలు భారీగా విరిగిపడ్డాయి. దీంతో ఆ జాతీయ రహదారిపై వెళున్న వాహనదారులు హడలెత్తారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగలో జాతీయ రహదారి 109పై ఈ సంఘటన జరిగింది. తర్సలి గ్రామం సమీపంలోని ఈ జాతీయ రహదారిపై బుధవారం భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఆ రహదారి రెండు వైపులా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. స్థానికులు, అధికారులు వాహనాల డ్రైవర్లను ముందుగా అప్రమత్తం చేశారు. దీంతో సురక్షిత ప్రాంతాల్లో వాహనాలను నిలిపివేయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.కాగా, కొండచరియలు విరిగిపడిన నేపథ్యంలో జాతీయ రహదారి 109 బ్లాక్ అయ్యింది. దీంతో రెండు వైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఈ నేపథ్యంలో కేదార్‌నాథ్ వైపు వెళ్లే యాత్రికులను రుద్రప్రయాగ్, తిల్వారా, అగస్త్యముని, గుప్తకాశీ వద్ద నిలిపివేశారు. అలాగే సోన్‌ప్రయాగ్ నుంచి తిరిగి వస్తున్న యాత్రికులను సోన్‌ప్రయాగ్, సీతాపూర్‌లోని సురక్షిత ప్రదేశాల్లో నిలిపివేశారు.మరోవైపు రోడ్డుకు అడ్డంగా పడిన కొండచరియల శిథిలాలను తొలగించిన తర్వాత ఆ మార్గాన్ని పునరుద్ధరించి వాహనాల రాకపోకలకు అనుమతిస్తామని రుద్రప్రయాగ జిల్లా కలెక్టర్ తెలిపారు. కాగా, భారీగా కొండచరియలు విరిగిపడిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## జింఖానా గ్రౌండ్ ఘటనపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 22: భారత్ ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 25న టీ20 మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. మ్యాచ్ టికెట్ల కోసం అభిమానులు తరలిరాగా.. సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద ఎత్తున అభిమానులు తరలిరాగా.. సరైన ఏర్పాట్లు లేకపోవడంతో మెయిన్ గేట్ వద్ద ఒక్కసారిగా అభిమానులు తోసుకొచ్చారు. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీఛార్జ్? చేశారు. తోపులాటలో కొందరు స్పృహ తప్పి పడిపోగా, మరికొంత మందికి గాయాలయ్యాయి.

గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రవీంద్ర భారతిలో సమీక్ష నిర్వహించారు. అజారుద్దీన్, సీపీ మహేశ్ భగవత్, క్రీడాశాఖ కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక జరుగుతున్న రెండో అతిపెద్ద మ్యాచ్ అనీ, కరోనా తర్వాత జరిగే మ్యాచ్ అయినందున డిమాండ్ ఎక్కువగా ఉందని మంత్రి తెలిపారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండకూడదన్నదే అందరి ఉద్దేశమని, పెద్ద ఈవెంట్ కనుక చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయని మంత్రి పేర్కొన్నారు.

చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతీయాలనుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. తెలంగాణకు పేరు తెచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందిస్తామని మంత్రి స్పష్టం తెలిపారు. క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణలో తెలంగాణపై వివక్ష చూపిస్తున్నారని, టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

మ్యాచ్ నిర్వహణలో పోలీసుల వైఫల్యం లేదని మంత్రి తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగవని హెచ్‌సీఏ హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు. టిక్కెట్లు ఆలస్యంగా ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడంతో వల్లే సమస్య తలెత్తిందన్నారు. ఘటనపై హెచ్‌సీఏ అధ్యక్షుడు అజారుద్దీన్ వివరిస్తూ.. ఏం జరిగిందనే అంశంపై నివేదిక అందిస్తామని తెలిపారు. లోపాన్ని సవరించుకుంటామని, తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రమన్నారు. తెలంగాణకు మరింత ఖ్యాతి వచ్చేలా హెచ్‌సీఏ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

## మహారాష్ట్రకు చెందిన కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్‌ను రద్దు చేసిన ఆర్బీఐ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: మహారాష్ట్రకు చెందిన ఒక కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రద్దు చేసింది. సోలాపూర్‌లోని లక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను గురువారం క్యాన్సిల్ చేసింది. బ్యాంక్‌ను మూసివేయడానికి, బ్యాంక్‌కు లిక్విడేటర్‌ను నియమించడానికి ఉత్తర్వులు జారీ చేయాలని మహారాష్ట్ర సహకార సంఘాల కమిషనర్, రిజిస్ట్రార్‌ను ఆర్బీఐ కోరింది. దీంతో ఆ బ్యాంకు వ్యాపార కార్యకలాపాలు గురువారం నుంచి నిలిచిపోయాయి.

కాగా, లైసెన్స్ రద్దు చేసిన లక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు తగినంత నిధులు, సంపాదన అవకాశాలు లేవని ఆర్బీఐ తెలిపింది. అలాగే బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949లోని సెక్షన్లకు సంబంధించిన నిబంధనలకు అనుగుణంగా బ్యాంకు పని చేయడం లేదని ఆరోపించింది. ఆయా సెక్షన్ల నిబంధనలు, విధులను పాటించడంలో బ్యాంక్ విఫలమైందని పేర్కొంది. ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తిగా చెల్లించలేకపోతున్నదని స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో ఈ బ్యాంకు కొనసాగింపు దాని డిపాజిటర్ల ప్రయోజనాలకు హానికరమని ఆర్బీఐ తెలిపింది. బ్యాంకింగ్ వ్యాపారాన్ని కొనసాగించడానికి అనుమతించినట్లయితే ప్రజా ప్రయోజనాలు ప్రభావితమవుతాయని పేర్కొంది. మరోవైపు ఆ బ్యాంకు లిక్విడేషన్ నేపథ్యంలో డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) చట్టం కింద డిపాజిట్ సొమ్ములో గరిష్ఠంగా ఐదు లక్షలు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద తీసుకోవడానికి ప్రతి డిపాజిటర్‌కు అర్హత ఉంటుంది.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.15.45 లక్షల విలువైన బంగారం పట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 22: నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరోసారి బంగారం పట్టుబడింది. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓ మహిళ వద్ద 300 గ్రాముల బంగారం లభించింది. దాని విలువ రూ.15.45 ఉంటుందని చెప్పారు. దీంతో అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకున్నామని అధికారులు వెల్లడించారు.

### చరిత్రలో నేటినిజం









(సెప్టెంబర్ 23 ఈమని శంకరశాస్త్రి శతజయంతి...)

-రాధశ్రీ
సెల్:9494481210

## విద్య, విజ్ఞానానికి మించిన సంపద మరొకటి లేదు: మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (నేటినిజం ప్రతినిధి): విద్య, విజ్ఞానానికి మించిన సంపద మరొకటి లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేలా కృషిచేస్తున్నామని వెల్లడించారు.

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 'మన ఊరు-మన బడి' కింద స్కూళ్లలో మరమ్మతులు చేశామని తెలిపారు

. సిరిసిల్లలో గిఫ్ట్ ఏ స్మైల్ కింద విద్యార్థులకు మంత్రి కేటీఆర్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఊహించని విధంగా ఎన్నో విద్యాసంస్థలను ప్రారంభించుకున్నామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వెల్లడించారు.

ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

గిఫ్ట్ ఏ స్మైల్ కింద సిరిసిల్లకు ఆరు అంబులెన్సులు ఇచ్చామని, రాష్ట్ర వ్యాప్తంగా 120 అంబులెన్సులు సమకూరాయని చెప్పారు.

దివ్యాంగుల కోసం 1200 ట్రై మోటార్ సైకిళ్లు అందించామని తెలిపారు. ప్రస్తుతం పేద విద్యార్థులకు ట్యాబ్‌లెట్స్ అందిస్తున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆరు వేల మంది ఇంటర్ విద్యార్థులకు ట్యాబ్‌లెట్స్ పంపిణీ చేస్తున్నాని వెల్లడిచారు.

కొత్త ఆలోచనలతో పైకి ఎదగాలనే తపన ఉన్న విద్యార్థులకు కచ్చితంగా ప్రోత్సాహం అందిస్తామన్నారు.

విద్య, విజ్ఞానానికి మించిన సంపద మరొకటి లేదని చెప్పారు. విదేశాల్లో విద్యనభ్యసించే వారికోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద రూ.20 లక్షలు ఇచ్చే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ సర్కారేనని స్పష్టం చేశారు.



## విజయ డెయిరీని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తాం.. మంత్రి తలసాని



హైదరాబాద్, సెప్టెంబర్ 22: తెలంగాణ విజయ డెయిరీని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. గురువారం ఎన్టీఆర్ పార్క్, లుంబినీ పార్క్ లలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఐస్ క్రీమ్ పార్లర్ లను మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అథార్ సిన్హా, హెచ్ఎండీఏ ఓఎస్డీ సంతోష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ?. విజయ డెయిరీ ఉత్పత్తులకు ఎంతో ఆదరణ ఉందని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ నిరాదరణకు గురై, మూసివేసే పరిస్థితికి చేరుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక చొరవతో చేపట్టిన పలు కార్యక్రమాలతో విజయ డెయిరీ లాభాల బాట పట్టి నేడు 750 కోట్ల టర్నోవర్ కు చేరుకుందన్నారు. అన్ని రకాల విజయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి ఔట్ లెట్ ల సంఖ్య 64 ఉండగా, ప్రస్తుతం 650కి పెంచడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వెయ్యి వరకు ఔట్ లెట్ లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు.

ప్రధాన పర్యాటక కేంద్రాలు, దేవాలయాలు, హైవే లు తదితర ప్రాంతాల్లో ఈ ఔట్ లెట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్ ల పై కూడా పార్లర్ లను ప్రారంభించనున్నట్లు చెప్పారు. పాల విక్రయ కేంద్రాలు వెయ్యి ఉండగా, ప్రస్తుతం 1500 వరకు పెరిగినట్లు తెలిపారు. అంతేకాకుండా 50 శాతం సబ్సిడీ పై ఐస్ క్రీం పుష్ కార్ట్ లను అందజేస్తున్నట్లు చెప్పారు. విజయ డెయిరీ ఏర్పాటు చేసే ఔట్ లెట్ లు, పుష్ కార్ట్ ల ద్వారా అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్టళ్ళ లో కూడా విజయ ఉత్పత్తులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడిరంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా విజయ డెయిరీకి పాలు పోసే రైతులకు సబ్సిడీ పై పాడి గేదెల పంపిణీ, లీటర్ పాలకు 4 రూపాయల నగదు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ పై దాణా, గడ్డి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పాల సేకరణ ధరను లీటర్ కు 5 రూపాయలు పెంచడం వలన 50 వేల లీటర్ల పాలు అదనంగా విజయ డెయిరీకి వస్తున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 250 కోట్ల రూపాయల వ్యయంతో 5 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన అత్యాధునిక మెగా డెయిరీ నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. పోటీ మార్కెట్ లో అనేక ఇబ్బందులను అధిగమించి తెలంగాణా విజయ డెయిరీ ఎంతో అభివృద్ధిలోకి వచ్చిందని, డెయిరీలోని అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరి కృషితోనే ఇది సాధ్యమైందని మంత్రి అభినందించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పాల ఉత్పత్తి మన రాష్ట్రంలోనే జరిగే విధంగా ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. విజయ డెయిరీ, పశుసంవర్ధక శాఖ, టీఎస్ఎల్ డీఏ అధికారులు, గోపాలమిత్రల సమన్వయంతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజూ లక్షలాది లీటర్ల పాలను గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నామని, మన రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పాల ఉత్పత్తి జరిగే విధంగా ప్రజాప్రతినిధులు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాలతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీ, పాడి రంగం అభివృద్ధి కి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.

## రహదారుల విస్తరణ పనులు పూర్తి చేయాలి



ఖమ్మం, సెప్టెంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో రహదారుల విస్తరణ పనుల పూర్తికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో రహదారుల విస్తరణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 200 కి.మీ. మేర నేషనల్ హైవే లచే రహదారి విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో నాగపూర్ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్, ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్, సూర్యాపేట నుండి ఖమ్మం, కోదాడ నుండి ఖమ్మం, ఖమ్మం నుండి కురవి వరకు రహదారుల విస్తరణ పనులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ భూసేకరణ ప్రక్రియ పూర్తయినట్లు, పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. సూర్యాపేట నుండి ఖమ్మం రహదారి విస్తరణ పనులు పూర్తయినట్లు, త్వరలో రవాణాకు అనుమతించనున్నట్లు తెలిపారు. కోదాడ నుండి ఖమ్మం వరకు రహదారి విస్తరణ భూసేకరణ ప్రక్రియ పూర్తయి, పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఖమ్మం నుండి కురవి రహదారి భూసేకరణ నోటిఫికేషన్ స్థాయిలో ఉన్నట్లు, ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. ఖమ్మం నుండి తల్లాడ రహదారిని నాలుగు వరసల రహదారిగా విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. రహదారులు విస్తరణతో ప్రజలకు సౌకర్యం తో పాటు, ప్రమాదాల నియంత్రణ జరుగుతుందని, అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో నేషనల్ హైవే ప్రాంతీయ అధికారి, హైదరాబాద్ కృష్ణ ప్రసాద్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాము, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం రైతుపై కత్తి కట్టింది : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): కేంద్రం రైతులపై కత్తి కట్టిందని, వారిని రైతు కూలీలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాజన్న సిరిసిల్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంపై మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి, రైతు బిడ్డ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పంటలు భారీ ఎత్తున సాగవుతున్నాయన్నారు. లక్ష35 వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయని తెలిపారు. 2015 నుంచి ఈ రోజుకి సుమారు 50లక్షల అదనపు ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. రైతుబంధు, రైతు బీమా సాగునీటి రంగాన్ని బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కానీ, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అవహేళనగా మాట్లాడరని విమర్శించారు. తెలంగాణలో వ్యవసాయం పండగ మారుతుంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు భాదను కలిగిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల మీద కత్తి కట్టిందని, రైతులను రైతు కూలీలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.

### ధాన్యం సేకరణ ప్రైవేటుపరం..

కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయం అప్పజెప్పేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కేంద్రం వ్యవసాయాన్ని, కరెంటును కార్పొరేట్ చేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. ఇదే విషయాన్ని పదేపదే సీఎం కేసీఆర్ చెప్పారని, ఇప్పుడు అదే విషయం నిజమవుతున్నదన్నారు. కేంద్రం అన్ని రంగాల్లోని సంస్థలు అమ్ముతున్నదని, చివరికి ధాన్య సేకరణ అంశాన్ని కూడా ప్రైవేటుపరం చేబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. పంటలు సేకరించే పని నుంచి కేంద్రం తప్పించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార భద్రత చట్టం ప్రకారం ప్రతి గింజను కొనాల్సిన బాధ్యత కేంద్రానిదైతే.. దాన్నుంచి కూడా తప్పించుకుంటుందన్నారు. విద్యుత్ రంగాన్ని కచ్చితంగా ప్రైవేటుపరం చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ముందుకుసాగుతోందన్నారు. దేశ పరిస్థితులపై అవగాహన లేకుండా నల్ల చట్టాలను తీసుకువచ్చి.. 700 మంది రైతులను చంపిన తర్వాత, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పిన నరేంద్ర మోదీకి బుద్ధి మారలేదన్నారు.

### వ్యవసాయం, విద్యుత్ రంగాలను దివాలా తీయించే ప్రయత్నం..

అనాలోచిత అసమర్థ నిర్ణయాలతో వ్యవసాయం, విద్యుత్ రంగాన్ని దివాలా తీయించే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ పాలనలో నైజీరియా కన్నా ఎక్కువ మంది పేదలు భారతదేశంలో ఉన్నారన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ కన్నా దారుణంగా హంగర్ ఇండెక్స్‌లో భారత్‌కు స్థానం దక్కిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతోనే వ్యవసాయం సంక్షోభంలో పడుతున్నది, కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతులు తమ సొంత పొలాల్లోనే కూలీలుగా మారే పరిస్థితి వచ్చింది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్రంతో పాటు దేశంలోని రైతన్నలంతా గుర్తించాలన్నారు.

ప్రజలతో ఎలాంటి చర్చ లేకుండా పార్లమెంటుతో సంబంధం లేకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ పంపిణీని ప్రైవేట్‌పరం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. తన కార్పొరేట్ మిత్రులకు అప్పచెప్పడానికే నరేంద్ర మోదీ ఈ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అందుకే రూ.3వేలకు వచ్చే సింగరేణి బొగ్గును కాదని.. రూ.35వేలకు ఆస్ట్రేలియన్ బొగ్గును కొంటున్నారన్నారు. ఇది తన కార్పొరేట్ మిత్రులు చేస్తున్న బొగ్గు వ్యాపారం కోసమేనన్నారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థలను దివాళా తీయించడం కోసమే ఇదంతా చేస్తున్నారన్నారు. తన కార్పొరేట్ మిత్రుడిని ప్రపంచంలో నంబర్ వన్ స్థానంలోకి తీసుకుపోవడం కోసం దేశంలోని వ్యవసాయ, విద్యుత్ రంగాన్ని పణంగా పెట్టి దివాళా తీయించే లక్ష్యంతో ప్రధానమంత్రి మోదీ పని చేయిస్తున్నారని విమర్శించారు. అందుకే ఆయన కోసం శ్రీలంక వంటి దేశాల్లో కార్పొరేట్ మిత్రుని తరపున పైరవీ చేశారన్నారు.

### రైతులు, నేతన్నలకు చావుదెబ్బే..

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నూతన విద్యుత్ బిల్లులను అడ్డుకుంటామని శాసనసభ సాక్షిగా చెప్పినట్లు కేటీఆర్ గుర్తు చేశారు. బిల్లుచట్టంగా మారితే రైతన్నల ఉచిత కరెంటుతోపాటు దళిత, గిరిజన, రజక, నాయి బ్రాహ్మణ వంటి వృత్తుల వారికి, కొన్ని పరిశ్రమలకు ఇచ్చే సబ్సిడీ విద్యుత్ కూడా పోతుందన్నారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు రుణాలు రాకుండా చేసి వాటిని దివాళా తీయించే ప్రయత్నం కేంద్రం చేస్తున్నదని మండిపడ్డారు. ఎందుకు కేంద్రం దొడ్డి దారిన గెజిట్లను విడుదల చేస్తున్నదని ఆరోపించారు. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వాల విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలు అమలులోకి వస్తే అత్యధికంగా నష్టపోయేది తెలంగాణ రాష్ట్రమేనన్నారు. రాష్ట్రంలోని రైతన్నలు, నేతన్నలు భారీగా నష్టపోతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతన్నతో పాటు సిరిసిల్లలోని నేతన్నలు సబ్సిడీ లేకుండా చావుదెబ్బ తింటారని, సంక్షోభంలోకి పోతారన్నారు. ప్రీపెయిడ్ మీటర్లతో ముందు డబ్బులు కడితేనే విద్యుత్తు లభిస్తుందన్నారు. ప్రైవేటు కంపెనీలు విద్యుత్ పంపిణీ రంగంలోకి దిగితే పెట్రోల్ రేట్ల మాదిరి రోజురోజుకి విద్యుత్ రేట్లు మారుతాయన్నారు. విద్యుత్ రేట్లు అడ్డగోలుగా భారీగా పెరుగుతాయన్నారు.

### కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు..

నల్ల చట్టాల మాదిరే విద్యుత్ చట్టాలను బలవంతంగా దేశ ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఉచితాలు రద్దు చేయాలంటూ మాట్లాడుతున్న ప్రధానమంత్రి తన కార్పొరేట్ మిత్రులకు లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు.. పేదలను కొట్టి పెద్దలకు వేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. వచ్చే సీజన్ నుంచి ధాన్యం సేకరణలో ప్రైవేట్ కంపెనీలు వచ్చే ప్రమాదముందన్నారు. తెలంగాణ వడ్లు కొనుమంటే భారీగా నిలువలు ఉన్నాయన్న కేంద్రం ఈ రోజు ఆహార ధాన్యాల కొరత ఉందని చెబుతోందన్నారు. మొన్నటికి మొన్న నాల్గేండ్ల వరకు నిల్వలు ఉన్నాయని బొంకిన, సిగ్గులేని కేంద్రం ఈ రోజు ఎగుమతులను రద్దు చేసిందని ఆరోపించారు.

### రైతుల పక్షాన సీఎం కేసీఆర్..

ఎట్టి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన వ్యవసాయ చట్టాలను అంగీకరించమని ముఖ్యమంత్రి రైతాంగం పక్షాన నిలబడ్డారన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు పెడితే 25వేల కోట్ల రూపాయల వరకు రుణాలు ఇస్తామన్నా.. సీఎం కేసీఆర్ రైతుల పక్షాననే నిలబడ్డారన్నారు. కేసీఆర్ చెప్పినట్లు వ్యవసాయన్ని దివాళా తీయించడం, గల్లీకొక కరెంట్ పంపిణీ కంపెనీని పెట్టి సమాజంలోని సబ్సిడీ, ఉచిత విద్యుత్‌ని అడ్డుకునే కేంద్రం కుటీల బుద్ధిని ప్రజలందరూ అర్థం చేసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# విశ్వాన్ని కాలుష్యరహిత ఆవాసంగా మార్చుకుందాం

( 'శూన్య ఉద్గార దినం' సందర్భంగా)

పర్యావరణ కాలుష్యానికి కార్బన్‌తో పాటు ఇతర ఉద్గారాలే ప్రధాన కారణం అని ప్రపంచ మానవాళికి అవగతం అవుతున్న వేళ, కార్బన్ ఉద్గారాలను క్రమంగా తగ్గించే పటిష్ట ప్రణాళికలను అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వాడకంతో వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ లాంటి కార్బన్ ఉద్గారాలు చేరుతాయి. కార్బన్ ఉద్గారాలు పెరిగితే 'భూతాపం (గ్లోబల్ వార్మింగ్)'తో సకల జీవకోటి ఉనికి ప్రమాదంలో పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా కార్బన్ ఉద్గారాల దుష్ప్రభావాలను వివరించడానికి, శూన్య ఉద్గార లక్ష్యానికి చేరువకావడం, కార్బన్ ఉద్గార ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం లాంటి విషయాల పట్ల విస్తృత ప్రచారం చేసేందుకు ప్రతి ఏట 21 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు 'శూన్య ఉద్గార దినం (జీరో ఎమిషన్ డే, జీడే)' పాటిస్తారు. 'ఏడాదిలో ఒక రోజైనా భూగోళానికి ఉద్గారాల దుష్ప్రభావాల నుంచి ఉపశమనం కలిగిద్దాం' అంటూ, భూమికి 'విశ్రాంతి దినం'గా మానవాళి నినదించే సందర్భామిది.

ఘన, ద్రవ, వాయు శిలాజ ఇంధనాలను విస్తృతంగా వినియోగించడంతో గాల్లోకి ప్రమాదకర కార్బన్ ఉద్గారాలు చేరతాయి. వీటిలో కార్బన్ డై ఆక్సైడ్‌తో భూతాపం, కార్బన్ మోనాక్సైడ్‌తో విష ప్రభావం కలుగుతాయి. యల్‌పిజి, పెట్రోల్, డిజిల్, కిరోసిన్, బొగ్గు లాంటి ఇంధనాల దహన క్రియలో కార్బన్ ఉద్గారాలు విడుదల కావడం తప్పనిసరి. ఇలాంటి అత్యంత పర్యావరణ విచ్ఛిన్నకర విషయాలను వివరించాలనే సదుద్దేశంతో 2008 నుంచి 'జీరో డే'ను నిర్లహిస్తున్నారు. శిలాజ ఇంధనాల వినియోగంతో కార్బన్ ఉద్గారాలతో పాటు పలు ఇతర కాలుష్యాలు, సూక్ష్మ కణాలు (మైక్రోపార్టికిల్స్), విషలోహం లెడ్, పొగరూపంలో పార్టిక్యులేట్ మ్యాటర్ కూడా గాలిలో కలిసిపోయి పర్యావరణ అనారోగ్యానికి కారణం అవుతాయి. తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి, వాటికి ప్రత్యామ్నాయంగా సాంప్రదాయేచర తరగని ఇంధనాల వాడాకాన్ని ప్రోత్సహించాల్సిన అగత్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలు 21 సెప్టెంబర్ రోజున 24-గంటలు శిలాజ ఇంధనాల వాడకాన్ని నిషేధించాలని సూచించబడింది. 21 సెప్టెంబర్ రోజున శిలాజ ఇంధన వాహనాలు వాడకుండా సైక్లింగ్ లేదా కాలి నడకన ప్రయాణిద్దాం. ఇంధన వాడకాన్ని తగ్గిస్తూనే రీయూజ్, రెడ్యూస్, రీఫ్యూజ్, రీసైకిల్, రిమువ్ సూత్రాలను అనుకూలతను బట్టి శాస్త్రీయంగా ఉపయోగించాలి. భూగ్రహాన్ని నివాసయోగ్య ఆవాస స్థలంగా మలుచుకోవడానికి, పర్యావరణాన్ని పరిరక్షించు కోవడానికి విశ్వ మానవాళి తమ జీవనశైలిలో స్వల్ప మార్పులు చేసుకుంటూ, ధరిణిని భూమాతగా భావించి, భూమిని స్వర్గంగా మార్చుకుందాం. విశ్వాన్ని సురక్షిత నివాస గృహంగా తీర్చి దిద్దుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి

- 12 వేల రూపాయల విలువైన చెక్కు పంపిణీ.



ఖమ్మం, సెప్టెంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కృషితో మధిర ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో వివిధ వ్యాధి బాధలతో ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్న బాధితులు మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలోత్ శ్రీను కి 12 వేల రూపాయల చెక్కును బుధవారం ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధర్మ సోతు సౌందర్య, బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసోత్ కోటేష్, బోడ రాములు, తేజావత్ రవి, మాలోత్ రాణి, తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తహసిల్దార్ రాజయ్య సస్పెండ్ ..

సంగారెడ్డి సెప్టెంబర్ 22 ( నేటి నిజం ప్రతినిధి) జిల్లాలోని రాయికోడ్ మండల తహసిల్దార్ రాజయ్య ను గురువారం నాడు జిల్లా కలెక్టరు డాక్టర్ శరత్ కుమార్ సస్పెండ్ చేసి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు. గతంలో రాయికోడ్ ఆర్.ఐ గా పని చేసి,ప్రస్తుతం మెదక్ జిల్లాలో పనిచేస్తున్న శ్రీకాంత్ పై క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. గతంలో వీరు చేసిన నేరాలపై నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని ఆయన తెలిపారు .

# ఓపెన్ కాస్ట్ 2,3 గనుల్లో నిలిచిపోయిన ఉత్పత్తి



భూపాలపల్లి, సెప్టెంబర్ 22: జయశంకర్ జిల్లా భూపాలపల్లి ఏరియా సింగరేణి ఓపెన్ కాస్ట్ 2,3 గనుల్లో గురువారం మట్టి తవ్వకాలు, బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్లకు గత రెండు నెలలుగా బిల్లు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. దీంతో సుమారు 6వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. 60 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాల పనులు నిలిచిపోయాయి. సింగరేణికి ఒక్క రోజు రూ.2 కోట్ల నష్టం వాటిల్లితుంది.

# శాశ్వత అధ్యక్ష పదవి ప్రతిపాదనను జగన్ తిరస్కరించారు-సజ్జల

అమరావతి, సెప్టెంబర్ 22: వైసీపీ శాశ్వత అధ్యక్ష పదవి ప్రతిపాదనను సీఎం జగన్ తిరస్కరించారని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ? తమ ప్రతిపాదనను సీఎం జగన్ అంగీకరించలేదన్నారు. మళ్లీ ఐదేళ్లకు పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘానికి చెబుతామన్నారు.

వైసీపీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చింది. వైసీపీ శాశ్వత అధ్యక్షుడిగా జగన్ ఎంపికైనట్లు వచ్చిన వార్తలపై సీఈసీ స్పందించింది. పార్టీ శాశ్వత అధ్యక్షుడిగా జగన్ ఎన్నిక చెల్లదని తెలిపింది. ఏ పార్టీలోనూ శాశ్వత పదవులు ఉండకూడదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఏ పార్టీకి అయినా తరచూ ఎన్నికలు జరగాలని.. శాశ్వత అధ్యక్షుడు లేదా శాశ్వత పదవులు.. ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. దీనిపై సజ్జల స్పందించి.. పై విధంగా తెలిపారు.

# మోటార్లకు మీటర్లతో నాణ్యమైన విద్యుత్ అందిస్తాం.. జగన్

అమరావతి, సెప్టెంబర్ 22:మోటార్లకు మీటర్లతో మంచి ఏంటో తెలుసుకోవాలని.. దీనివల్ల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఏపీ అసెంబ్లీలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై చర్చ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ? తెలిసీ తెలియక కొంత మంది మోటార్లకు మీటర్లు పెట్టడం తప్పు అని మాట్లాడుతున్నారన్నారు. మోటార్లకు మీటర్లలో ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదన్నారు. మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవన్నారు.

# తక్షణ సాయం నా నైజం... పొంగులేటి

ఇల్లందులో పోటెత్తిన అభిమానం
- బైక్ ర్యాలీలో పాల్గొన్న పొంగులేటి
- కార్యకర్తల కుటుంబాలకు ఓదార్పు
- పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం
- పట్టణంలో విస్తృతంగా పర్యటించిన పొంగులేటి, కోరం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (నేటినిజం ప్రతినిధి) :తక్షణ సాయం నా నైజమని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఇల్లందు పట్టణ కేంద్రంలోని కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యతో కలసి పాల్గొన్నారు. అనంతరం ఇల్లందు పట్టణ కేంద్రంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ ఎటువంటి పదవిలేకున్నా ప్రజల మనిషిగా నన్ను ఆదరిస్తున్న తీరును చూస్తుంటే చాలా గర్వంగా ఉందని



బొజ్జాయిగూడెం సమ్మక్క-సారక్క గద్దె నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీలో తెలిపారు. ఇదే ఆదరణ రాబోవు రోజుల్లోనూ ప్రజలనుంచి కోరుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే మంచి రోజులు రాబోతున్నాయని నన్ను నమ్ముకుని ఉన్నా ప్రతిఒక్క కార్యకర్తకు, నాయకుడికి, అభిమానికి సరైన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పర్యటనలో ఇల్లందు పట్టణలంలోని అన్ని ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో ఇటీవల చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారి ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థికసాయం అందజేశారు. ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా ఉనీటానని చెబుతూ తక్షణం స్పందించి ఆర్థికసాయం చేశారు. వీటితో పాటు గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ పర్యటనలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో రూ.3000 కోట్లతో 8 జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి శ్రీ నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ నేడు 8 జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో రూ.3000 కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు ఉ భవనాల శాఖ మంత్రి శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోము వీర్రాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు సీనియర్ అధికారులు హాజరయ్యారు.

ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత, కాకినాడ ప్రత్యేక ఆర్థిక జోన్ (సెజ్), సెజ్ పోర్ట్, ఫిషింగ్ హార్బర్, కాకినాడ యాంకరేజ్ పోర్టలకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు అనుసంధానం ఈ ప్రాజెక్టు ద్వారా కలుగుతాయని మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇది బియ్యం, సముద్ర ఆహారాలు, ఆయిల్ మిల్స్, ఐరన్-ఎగుమతులను సులభతరం చేస్తుందన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఖనిజం, జీవ ఇంధనం, గ్రానైట్ మొదలైనవి ఎగుమతులకు సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా కైకరం, వోరంపూడి, ఉండరాజవరం, తేతలి ఉ జొన్నాడ వద్ద 5 ఫ్లైఓవర్‌లను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అవి పూర్తయిన తర్వాత నామవరం, శాటిలైట్ సిటీ, మండపేట, రామచంద్రపురం, ఉండరాజవరం, నిడదవోలు, తణుకు పట్టణం, కైకరం, కాకినాడ వంటి ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన ప్రయాణాలకు భరోసా ఇస్తామని మంత్రి చెప్పారు. బ్లాక్‌స్పాట్‌లను సరిదిద్దడానికి ప్రత్యేక భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

వాకలపూడి-ఉప్పాడ-అన్నవరం ఉ సామర్లకోట-అచ్చంపేట జంక్షన్‌ల ను 4-లేనింగ్‌తో సహా ఇతర 3 ప్రాజెక్టులు, రంపచోడవరం నుండి కొయ్యూరు వరకు 2-లేన్ల నిర్మాణం సామర్లకోట, అన్నవరం బిక్కవోలు, ర్యాలి ఉ పిఠాపురం వంటి పుణ్యక్షేత్రాల వంటి ప్రాంతాలకు రహదారి అనుసంధానం కల్పిస్తుందని నితిన్ గడ్కరీ తెలిపారు. ఇది అరకు ఉ లంబసింగి వంటి గిరిజన ప్రాంతాల కు మరియు అరకు లోయ ఉ బొర్రా గుహలు వంటి ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు రహదారి అనుసంధానాన్ని కూడా అందిస్తుంది. ఇది కాకినాడ- అల్లూరి సీతారామ జిల్లాల ద్వారా సురక్షితమైన, మెరుగైన, వేగవంతమైన రాష్ట్రాంతర అనుసంధానాన్ని కూడా అందిస్తుంది.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం నిబద్ధత కలిగి ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నేడు ప్రారంభించిన జాతీయ రహదారుల ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విభిన్న టెక్నాలజీ నోడ్స్ యొక్క సెమికండక్టర్ ఫేబ్స్ తో పాటు కాంపౌండ్ సెమికండక్టర్,పేకేజింగ్ మరియు ఇతర సెమికండక్టర్ సదుపాయాల కోసం 50 శాతం ప్రోత్సాహకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: భారతదేశం లో సెమికండక్టర్ ల అభి వృద్ధి మరియు డిస్ ప్లే మేన్యుఫాక్చరింగ్ ఇకోసిస్టమ్ సంబంధి కార్యక్రమం' లో ఈ కింద పేర్కొన్న సవరణల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది:

భారతదేశం లో సెమికండక్టర్ ఫేబ్ యొక్క స్థాపన కు ఉద్దేశించిన పథకం లో భాగం గా అన్ని టెక్నాలజీ నోడ్స్ కు గాను ప్రాజెక్టు వ్యయం లో 50 శాతం సమానత ప్రాతిపదిక న ఆర్థిక సహాయాన్ని అందజేయడం.

డిస్ ప్లే ఫేబ్స్ ను స్థాపించే యోజన లో భాగం గా ప్రాజెక్టు వ్యయం లో 50 శాతం సమానత్వం ప్రాతిపదిక న ఆర్థిక సహాయాన్ని అందజేయడం.

భారతదేశం లో కాంపౌండ్ సెమికండక్టర్ స్ / సిలికాన్ ఫోటోనిక్స్ / సెన్సర్ స్ ఫేబ్ ఎండ్ సెమికండక్టర్ ఎటిఎమ్ పి/ ఒఎస్ఎటి సదుపాయాల ను స్థాపించడానికి గాను పథకం లో భాగం గా మూలధన వ్యయం లో 50 శాతానికి సమానత్వం ప్రాతిపదిక న ఆర్థిక సహాయం. దీనికి అదనం గా, పథకం లో భాగం అయిన లక్షిత టెక్నాలజీల లో డిస్ క్రీట్ సెమికండక్టర్ ఫేబ్స్ కూడా కలసి ఉంటాయి.

సవరించిన కార్యక్రమం లో భాగం గా, అన్ని టెక్నాలజీ నోడ్స్ కు సెమికండక్టర్ ఫేబ్స్ ను ఏర్పాటు చేయడం కోసం ప్రాజెక్టు వ్యయం లో 50 శాతం మేరకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది. కాంపౌండ్ సెమికండక్టర్ మరియు అధునాతన పేకేజింగ్ ల తాలూకు విశిష్టమైనటువంటి సాంకేతిక పరిజ్ఞ?నం మరియు స్వభావాన్ని దృష్టి లో పెట్టుకొని, సవరించిన కార్యక్రమం; కాంపౌండ్ సెమికండక్టర్ స్ / సిలికాన్ ఫోటోనిక్స్ / సెన్సర్ స్ ఫేబ్ ఎండ్ సెమికండక్టర్ ఎటిఎమ్ పి/ ఒఎస్ఎటి సదుపాయాల ను స్థాపించడానికి గాను మూలధన వ్యయం లో 50 శాతం మేరకు సమానత్వం ప్రాతిపదిక న ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం భారతదేశం లో ఫేబ్స్ ను స్థాపించడం కోసం అనేక ప్రపంచ సెమికండక్టర్ రంగ సంస్థల ను ఆకర్షించింది. సవరించిన కార్యక్రమం తో భారతదేశం లో సెమికండక్టర్ మరియు డిస్ ప్లే మేన్యుఫాక్చరింగ్ లో పెట్టుబడులు వేగాన్ని పుంజుకొనేందుకు వీలు ఉంది. పెట్టుబడి కి ఆసక్తి ని కనబరచే సంస్థల తో జరిగిన చర్చ ఆధారం గా, తొలి సెమికండక్టర్ సదుపాయాన్ని స్థాపించే పనులు త్వరలోనే ఆరంభం కావచ్చన్న అంచనా ఉంది.

భారతదేశం లో సెమికండక్టర్స్ ను మరియు డిస్ ప్లే మేన్యుఫాక్చరింగ్ ఇకోసిస్టమ్ ను అభివృద్ధిపరచడానికి సంబంధించిన కార్యక్రమాని కి నోడల్ ఏజన్సీ గా ఉన్నటువంటి 'ఇండియా సెమికండక్టర్ మిశన్' కు సలహా ఇవ్వడానికి గాను పరిశ్రమ జగతి కి మరియు విద్య జగతి కి చెందిన ప్రపంచ నిపుణుల తో కూడిన ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సలహా సంఘం సిలికాన్ సెమికండక్టర్ ఫేబ్స్ / సిలికాన్ ఫోటోనిక్స్ / సెన్సర్ స్ / డిస్ క్రీట్ సెమికండక్టర్ ఫేబ్స్ మరియు ఎటిఎమ్ పి/ ఒఎస్ఎటి లకు సంబంధించిన అన్ని టెక్నాలజీ నోడ్స్ కు గాను ఒకే విధమైన సమర్థన ను అందించాలి అంటూ సర్వ సమ్మతి తో సిఫారసు చేసింది.

# ప్రభుత్వ ఇ-మార్కెట్ వేదిక పారదర్శకత.. సామర్థ్యంపై 'జీఇఎం విక్రేతల కార్యశాల' సందర్భంగా ప్రభుత్వానికి విక్రేతల ప్రశంసలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: ప్రభుత్వ కార్యాలయాల ద్వారా వస్తుసేవల ఆన్‌లైన్ కొనుగోలుకు వీలుకల్పించే ప్రభుత్వ ఇ-విక్రయ వేదిక (జీఇఎం) హైదరాబాద్‌కు చెందిన విక్రేతలతో ఇవాళ నగరంలోని పత్రికా సమాచార సంస్థ ప్రాంగణంలో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించింది. 'జీఇఎం' (ఇవఎ.ఇనీల.తిని) అంటే- ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రభుత్వరంగ సంస్థలు, కేంద్ర ప్రభుత్వంలోని ఇతర ఉన్నత, స్వయంప్రతిపత్తిగల వ్యవస్థల ద్వారా వస్తుసేవల కొనుగోలుకు ఉద్దేశించిన ప్రభుత్వ వ్యవస్థ. దీనికి సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 25 మంది విక్రేతలు ఈ 'విక్రేతల కార్యశాల'లో పాల్గొన్నారు. వీరిలో అధిశాతం తొలిసారి 'ఎంఎస్‌ఎంఈ' వ్యవస్థాపకులే కావడం విశేషం.

ఈ సందర్భంగా 'జీఇఎం'కు సంబంధించిన వివరాలను సేవల విభాగం డైరెక్టర్ శ్రీ విక్రమజీత్ వర్మ వెల్లడించారు. ఇదొక ప్రగతిశీల వినియోగహిత, స్వయంచాలక పోర్టల్ అని, దీన్ని కేంద్ర వాణిజ్య-పరిశ్రమల మంత్రిత్వ శాఖ 2016 ఆగస్టు 9న ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ వేదిక కింద నమోదైన దాదాపు 51,23,042 మంది విక్రేతలు సుమారు 50 లక్షల ఉత్పత్తులు, సేవలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో 'జీఇఎం' స్థూల వాణిజ్య సరకుల విలువ ప్రస్తుతం రూ.1,06,647 కోట్లుగా ఉందని, దీన్నిబట్టి పోర్టల్ ఎంతగా విజయవంతమైందో అర్థం చేసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు.

'జీఇఎం' ద్వారా విక్రేతలు తమ ఉత్పత్తులు, సేవలను నమోదు చేసుకుని, విక్రయించడానికి వీలుగా ఇలాంటి కార్యశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక-ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్స్ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ పెండ్యాల ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా వస్తుసేవల కొనుగోళ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలుదారు సంస్థలకూ కార్యశాలలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. వ్యక్తిగత పారిశ్రామికవేత్తలతోపాటు 'ఎంఎస్‌ఎంఈ'లు కూడా వీటిలో పాల్గొనేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు 'జీఇఎం' వ్యాపార సమన్వయకర్త శ్రీ రవివర్మ ఈ వేదిక ప్రత్యేకతల గురించి వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు. ఇది ప్రత్యక్ష ప్రమేయ రహిత, కాగిత రహిత, నగదు రహిత ప్రత్యేకతలు కలిగినది మాత్రమేగాక సామర్థ్యం, పారదర్శకత, సార్వజనీనతలతో కూడినదని ఆయన స్పష్టంగా వివరించారు. అనంతరం కొందరు విక్రేతలు తమ అనుభవాలను పంచుకుంటూ తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా తమ వ్యాపార విస్తరణకు 'జీఇఎం' వేదిక ఏ విధంగా తోడ్పడిందీ వెల్లడించారు.

అంతకుముందు పీఐబీ డైరెక్టర్ శ్రీమతి శృతి పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులను పరిచయం చేశారు. దేశవ్యాప్తంగా ఇటువంటి ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థాపకులు-కొనుగోలుదారులు తమ విజయగాథలను ఈ కార్యక్రమాల్లో పరస్పరం వెల్లడించుకునే వీలు కలుగుతుందని ఆమె అన్నారు. తద్వారా బలమైన 'జీఇఎం' వేదికపై ప్రభుత్వ కొనుగోళ్లలో సంపూర్ణ ప్రయోజనం పొందగలగడం సాధ్యం కాగలదని చెప్పారు.

# 11వ రోజు కొనసాగుతోన్న అమరావతి మహాపాదయాత్ర



అమరావతి, సెప్టెంబర్ 22: పరిరక్షణ సమితి, జేఏసీ నాయకులు చేపట్టిన పాదయాత్ర 11వ రోజు కొనసాగుతోంది. ఈరోజు కృష్ణా జిల్లా గుండుపాలెం నుంచి మహాపాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు శివారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సీఆర్‌డీఏ చట్టానికి సవరణలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ చట్టానికి సవరణలు చేయకుండా యథావిధిగా అమలు చేయాలని హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం మాత్రం అవేమి పట్టించుకోకుండా సవరణ బిల్లుకు సవరణలు చేస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై కోర్టుకు వెళ్తామని పేర్కొన్నారు. ఏపీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మహా పాదయాత్ర రైతులందరినీ ఐక్యం చేస్తుందని ఆంధ్రుల రాజధాని అమరావతిగా ఉంటుందని తెలిపారు.

# జన హృదయ నేతగా పేరు గాంచిన సతీష్.

- జిల్లా కేంద్రంలో ఘనంగా జన్మ దిన వేడుకలు చేసిన అభిమానులు.

సంగారెడ్డి సెప్టెంబరు 22 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి నియోగికవర్గంలో జన హృదయ నేతగా పేరు గాంచిన సతీష్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని ఐబీ వద్ద భారీ క్రేన్ తో భారి గజ మాల వేసి ఘణంగా వేడుక చేశారు. సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల నుండి భారిగా అభిమానులు తరలి వచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. సంగారెడ్డి పరిసర మండలాల్లో అనేక మందికి అనేక విధాలుగా సహాయం అందిస్తూ ఎక్కడ ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి స్వచందంగా తనవంతు సహాయం చేస్తూ అనేక మంది పేదలలో జన హృదయ నేత సతీష్ అన్నా గా పేరు సంపాదించుకున్నరు . గురువారం నాడు సంగారెడ్డి కేంద్రంలో తన అభిమానులు పలు కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# మాట నిలబెట్టుకున్న కేసీఆర్.. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, సెప్టెంబర్ 22 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలోని వృద్ధులకు ఇచ్చిన మాటను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పర్కొన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లిలో 160 మందికి నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ? దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 46 లక్షల మంది పేదలకు ఆసరా పింఛన్లను అందిస్తున్నారన్నారు.

గత పాలకుల హయాంలో వృద్ధులకు రూ. 200 పింఛన్ మాత్రమే ఇచ్చారని, స్వరాష్ట్రంలో తెరాస అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ ఏకంగా రూ. 2016కు పెంచి చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ ఎక్కడా ఇంత భారీ మొత్తంలో పింఛన్‌లు ఇచ్చిన దాఖలాలు లేవని, అభివృద్ధి, సంక్షేమ పథకంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్ అందుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చెసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మండల స్థాయి అధికారులు, తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



కుమ్రం భీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22: జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ పాఠశాలను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

పాఠశాల అంతటా కలియ తిరిగి విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, భోజనశాలను పరిశీలించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సూచించారు. మంత్రి వెంట జడ్పీ చైర్ పర్సన్ కోవా లక్ష్మి, ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, తదితరులు ఉన్నారు.

# రాజమండ్రిలో పర్యటిస్తోన్న నితిన్ గడ్కరీ–ఐదు ప్లై ఓవర్లకు శంకుస్థాపన



అమరావతి, సెప్టెంబర్ 22: గతంలో రాజమండ్రి వచ్చినప్పుడు ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నేడు ఆయనరాజమండ్రిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఐదు ఫ్లైఓవర్లకు శంకుస్థాపన చేశారు. ఈ ఐదింటిని 216 నేషనల్ హైవేపై నిర్మిస్తుండటం విశేషం. రాజమండ్రిలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగసభ వేదిక నుంచి ఆయన ప్రసంగించారు. అంతకుముందు రాజమండ్రి విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, రాష్ట్ర అధికారులు, బీజేపీ నేతలు కేంద్ర మంత్రికి సాదర స్వాగతం పలికారు. జాతీయ రహదారి నంబర్ 216 పై మోరంపూడి, జొన్నాడ జంక్షన్, ఉండ్రాజవరం జంక్షన్, తేతాలి, కైకవరం వద్ద నాలుగు లేన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తున్నారు. ఇందుకు దాదాపు రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించారు. అలాగే, వాకలపూడి–ఉప్పాడ–అన్నవరం జాతీయ రహదారిపై లేనింగ్, సామర్లకోట–అచ్చంపేట జంక్షన్ హైవేపై 4 లేనింగ్, రంపచోడవరం నుంచి కొయ్యూరి వరకు జాతీయ రహదారిపై 2 లేన్ల నిర్మాణం పనులకు కూడా నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుండటం వల్ల విచారం వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల వెంబడి పెద్ద మొత్తంలో మొక్కలు నాటి వాతావరణాన్ని కాలుష్యరహితంగా మార్చాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయ బావిలో దూకి దంపతుల ఆత్మహత్య

అమరావతి, సెప్టెంబర్ 22: వ్యవసాయ బావిలోకి దూకి దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో చోటు చేసుకుంది. రాజమండ్రికి చెందిన దూళి శ్రీను కసింకోట మండలానికి చెందిన దూళి చిన్నారితో ఎనిమిదేళ్ల కిందట వివాహం జరిగింది. ఇటీవల దంపతులు అత్తవారింటి వద్ద గొడవపడ్డారు. అక్కడి నుంచి బయలుదేరిన వారు ఎలమంచిలి సమీపంలోని వ్యవసాయ బావిలో పడి మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# నూతన రవాణా విధానానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు సమావేశమైన కేంద్ర మంత్రివర్గం జాతీయ రవాణా విధానానికి ఆమోదం తెలిపింది. వివిధ విభాగాలు, రంగాలు, న్యాయపరమైన అంశాలతో రవాణా రంగం కోసం జాతీయ రవాణా విధానం కృషి చేస్తుంది. సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అమలు జరుగుతున్న పీఎం గతి శక్తి జాతీయ మాస్టర్ ప్రణాళిక మరింత పటిష్టంగా అమలు జరిగేందుకు జాతీయ రవాణా విధానం సహకరిస్తుంది. రవాణా రంగ సామర్థ్యాన్ని పెంపొందించి, వివిధ విధానాల క్రమబద్ధీకరణ, మానవ వనరుల సక్రమ వినియోగం, పటిష్ట నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి,ఉన్నత విద్యలో రవాణా అంశాన్ని ఒక చేర్చడం, సాంకేతికతలను స్వీకరించడం ద్వారా సమర్థతను పెంపొందించాలన్న లక్ష్యంతో జాతీయ రవాణా విధానానికి రూపకల్పన చేయడం జరిగింది.

వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/ విభాగాలు, సంబంధిత పారిశ్రామిక వర్గాలు, విద్యావేత్తలతో సుదీర్ఘ చర్చలు జరిపి అంతర్జాతీయంగా అమలు జరుగుతున్న ఉత్తమ విధానాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రవాణా విధానానికి రూపకల్పన చేయడం జరిగింది.

విధానం అమలును పర్యవేక్షించడానికి, సంబంధిత వర్గాల మధ్య సమన్వయం సాధించేందుకు ప్రస్తుతం అమలు జరుగుతున్న సంస్థాగత వ్యవస్థను ఉపయోగిస్తుంది. జాతీయ కార్యక్రమంగా అమలు జరుగుతున్న పీఎం గతిశక్తి లో భాగంగా ఏర్పాటైన సాధికారత గల కార్యదర్శుల బృందం లాంటి సేవలను జాతీయ రవాణా విధానం ఉపయోగించుకుంటుంది. సేవలను మెరుగు పరిచేందుకు ఉపకరించే నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఔఖఉ)ని సాధికారత గల కార్యదర్శుల బృందం అభివృద్ధి చేస్తుంది. సాధికారత గల కార్యదర్శుల బృందం పరిధిలోకి రాని ప్రక్రియలు, నియంత్రణ, డిజిటల్ విధానాల అభివృద్ధికి నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ కృషి చేస్తుంది.

రవాణా ఖర్చులు తగ్గించేందుకు జాతీయ రవాణా విధానం ద్వారా కృషి జరుగుతుంది. అవసరమైన స్థలంతో గిడ్డంగుల నిర్మాణానికి ప్రణాళిక రూపకల్పన, ప్రమాణాలు పాటించడం, డిజిటలైజేషన్ మరియు ఆటోమేషన్ ద్వారా విలువ ఆధారిత సేవలు అందించడం, సరుకుల రవాణా జరుగుతున్న తీరు పర్యవేక్షించడం లాంటి అంశాలకు విధానంలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

వివిధ సంబంధిత వర్గాల మధ్య సమన్వయం సాధించడం, సత్వర సమస్య పరిష్కారం, ఎక్సిమ్ వ్యవస్థల క్రమబద్ధీకరణ , నైపుణ్యం కలిగిన మానవ శక్తి ని అభివృద్ధి చేసి నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించే వ్యవస్థను అభివృద్ధి చేసే అంశాలపై కూడా రవాణా విధానం ప్రాధాన్యత ఇస్తుంది.

వివిధ కార్యక్రమాలను తక్షణమే అమలు చేయడానికి ఒక కార్యాచరణ కార్యక్రమాన్ని కూడా విధానం నిర్దేశిస్తుంది. సాధ్యమైనంత విస్తృత స్థాయిలో విధానం ద్వారా గరిష్ట ప్రయోజనాలు లభించేలా చూసేందుకు ఏకీకృత రవాణా ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్ (జఒఎఖ),సులభతర లాజిస్టిక్స్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్, గిడ్డంగుల ఇ-హ్యాండ్‌బుక్ , పీఎం గతిశక్తిపై శిక్షణా కోర్సులు, ఐ–గాట్ ప్లాట్‌ఫారమ్‌లో లాజిస్టిక్స్ కార్యక్రమాలు జాతీయ రవాణా విధానం తో సహ ప్రారంభించబడ్డాయి. విధానాన్ని తక్షణం అమలు చేసేందుకు అవసరమైన పరిస్థితులు ఈ కార్యక్రమాల ద్వారా అందుబాటులోకి వస్తాయి.

విధానాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సిద్ధం చేయడం జరిగింది. జాతీయ రవాణా విధానం తరహాలో పద్నాలుగు రాష్ట్రాలు ఇప్పటికే తమ సంబంధిత రాష్ట్ర విధానాలను అభివృద్ధి చేశాయి. 13 రాష్ట్రాల్లో ఇది ముసాయిదా దశలో ఉంది. కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న పీఎం గతి శక్తి కింద ఏర్పాటైన సంస్థాగత వ్యవస్థలు రవాణా విధానం అమలును కూడా పర్యవేక్షిస్తాయి. దీనివల్ల సంబంధిత వర్గాలు విధానాన్ని వేగంగా మరియు ప్రభావవంతంగా అమలు చేసేందుకు అవకాశం లభిస్తుంది.

సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు మరియు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు, వినియోగ వస్తువులు మరియు ఎలక్ట్రానిక్స్ వంటి ఇతర రంగాల పోటీతత్వాన్ని పెంపొందించడానికి జాతీయ రవాణా విధానం దోహదపడుతుంది. అవసరాలను సక్రమంగా అంచనా వేయడం , పారదర్శకత మరియు విశ్వసనీయతతో కూడిన సరఫరా వ్యవస్థ అభివృద్ధి చెందడం వల్ల రవాణా నష్టాలు తగ్గుతాయి. అవసరానికి మించి సరకులను నిల్వ చేయాల్సిన అవసరం తగ్గుతుంది.

దేశంలో వేగవంతమైన ఆర్థిక వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ విలువ ఆధారిత రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవడం ద్వారా ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం అధిక వాటా పొందేందుకు రవాణా విధానం అవకాశం కల్పిస్తుంది.

అంతర్జాతీయ ప్రమాణాలను సాధించేందుకు సహకరించే విధంగా రవాణా ఖర్చులు తగ్గించడం, ప్రపంచ రవాణా సూచికలో దేశ స్థానం మెరుగుపడేలా చూసేందుకు కూడా జాతీయ రవాణా విధానం అవకాశం కల్పిస్తుంది. భారతదేశ రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చే విధంగా ఖర్చులు తగ్గించడం, సామర్థ్య పెంపుదల, అంతర్జాతీయ ప్రమాణాల మేరకు రవాణా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన స్పష్టమైన దిశను జాతీయ రవాణా విధానం నిర్దేశిస్తుంది.

# బంగారం అక్రమ రవాణా ప్రయత్నాలు భగ్నం చేసిన డీఆర్ఐ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: బంగారం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) పొరుగున ఉన్న ఈశాన్య దేశాల దేశంలోకి అక్రమంగా రవాణా అవుతున్న దాదాపు 33.40 కోట్ల రూపాయల విలువ చేసే 65.46 కేజీల బంగారం కడ్డీలు స్వాధీనం చేసుకుంది. దేశానికి చెందిన ఒక రవాణా సంస్థ(ఇకపై లాజిస్టిక్స్ సంస్థగా పిలవబడుతుంది ) ద్వారా విదేశాలకు చెందిన బంగారాన్ని మిజోరాం నుంచి సరుకుల రూపంలో కొరియర్ ద్వారా తరలించేందుకు స్మగ్లింగ్ సిండికేటే ప్రయత్నిస్తోందని డీఆర్ఐ కి విశ్వసనీయ సమాచారం అందింది.

సమాచారం ఆధారంగా బంగారం అక్రమ రవాణా నిరోధించేందుకు డీఆర్ఐ "రాజూ గోల్డ్ రష్ '' పేరుతో ఒక రహస్య కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా ముంబైకి ' వ్యక్తిగత వస్తువులు 'గా ప్రకటించి రవాణా అవుతున్న సరుకులను అడ్డుకున్నారు. 19.09.2022న భివాండి (మహారాష్ట్ర)లో సరుకును పరిశీలించిన అధికారులు దాదాపు 10.18 కోట్ల రూపాయల విలువ చేసే సుమారు 19.93 కిలోల బరువున్న 120 విదేశీ మూలం బంగారు బిస్కెట్‌లను స్వాధీనం చేసుకున్నారు.

అధికారుల దర్యాప్తు లో ఇదే సరుకు రవాణా సంస్థ ద్వారా మరో రెండు సరుకులను సదరు వ్యక్తి ముంబైకి సరుకుల రూపంలో బంగారం అక్రమ రవాణా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. దీనిని గుర్తించిన అధికారులు సరుకును బీహార్ లో స్వాధీనం చేసుకున్నారు. సరకు రవాణా సంస్థ గిడ్డంగిని డీఆర్ఐ అధికారులు తనిఖీ చేశారు. గిడ్డంగిలో 14.60 కోట్ల రూపాయల విలువ చేసే 28.57 కేజీల 120 విదేశీ మూలం బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకున్నారు. రవాణా సంస్థకు చెందిన ఢిల్లీ కేంద్రంలో మూడవ అక్రమ సరుకు రవాణా ను అడ్డగించి తనిఖీ చేసిన అధికారులు 8.69 కోట్ల రూపాయల విలువ చేసే 102 విదేశీ మూలం బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకున్నారు.

డీఆర్ఐ అధికారులు వరుసగా సాగించిన దాడుల్లో దేశ ఈశాన్య భాగం నుంచి రవాణా సంస్థ నిర్వహిస్తున్న దేశీయ కొరియర్ మార్గం ద్వారా భారతదేశంలోకి విదేశీ మూలం బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేందుకు సాగుతున్న అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ఇటువంటి కార్యకలాపాల ద్వారా వినూత్న అధునాతన పద్ధతులు అనుసరించి బంగారాన్ని అక్రమంగా రావన్న చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు గుర్తించి అక్రమ రవాణా అరికట్టేందుకు డీఆర్ఐ చేస్తున్న ప్రయత్నాలు మరింత వేగంగా జరుగుతాయి. వివిధ నగరాల్లో డీఆర్ఐ చేపట్టిన సోదాలు, తనిఖీల్లో దాదాపు 33.40 కోట్ల రూపాయలు విలువ చేసే సుమారు 65.46 కిలోల బరువు హల మొత్తం 394 విదేశీ మూలం బంగారు కడ్డీలు బయటపడ్డాయి. వీటిని స్వాధీనం చేసుకున్న అధికారులు కేసును విచారిస్తున్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 22: మేడ్చల్ నియోజకవర్గం తుంకుంట మున్సిపాలిటీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో దాదాపు 2,800 మంది మహిళా సోదరీమనులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే మున్సిపాలిటీకి మంజూరైన కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ (19) చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ వాణి వీర రెడ్డి, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ ఇండియా ప్రధాన మంత్రి దృష్టి జన్ ఆందోళన్ రూపాన్ని సంతరించుకుందన్న- ఎంఓహెచ్యూఏ సహాయమంత్రి- కౌశల్ కిషోర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్యూఏ) నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవంలో స్వచ్ఛతా స్టార్ట్–అప్ ఛాలెంజ్ విజేతలను సత్కరించింది. ఈ శాఖశాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్, హెచ్.ఇ. ఇమ్మాన్యుయేల్ లెనైన్, భారతదేశంలోని ఫ్రాన్స్ రాయబారి, మనోజ్ జోషి, ఎంఓహెచ్యూఏ సెక్రటరీ మనోజ్ జోషి మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులు, పారిశుధ్యం వ్యర్థ పదార్థాల నిర్వహణ రంగంలో పనిచేస్తున్న అనేక స్టార్టప్‌ల ప్రతినిధులతో కలసి అభినందించారు. సందర్భం.

ఈ కార్యక్రమంలో కౌశల్ కిషోర్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ (ఎస్బీఎం) ప్రారంభంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి దార్శనికత స్వచ్ఛ భారత్ కోసం జన ఆందోళన్ రూపాన్ని సంతరించుకుందని అన్నారు. ఈ మిషన్ కింద వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చడం, చెత్త రహిత నగరాల దిశలో వెళ్లడంలో సహాయపడటమే కాకుండా పెద్ద ఎత్తున ఉపాధిని సృష్టించడంలో సహాయపడుతుంది. స్వచ్ఛతా స్టార్టప్ ఛాలెంజ్ కింద షార్ట్‌లిస్ట్ అయిన 30 స్టార్టప్‌లలో, టాప్ 10లో ఒక్కోదానికి ఆర్థిక సహాయం అందుతుందని మంత్రి తెలియజేశారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి ఫ్రెంచ్ ప్రభుత్వ చొరవ ఇది. ఫ్రెంచ్ టెక్ నుండి 25 లక్షలు వస్తాయి. మిగిలిన 20 స్టార్టప్‌లలో ఒక్కోదానికి రూ.20 లక్షలు భారత ప్రభుత్వం నుంచి అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ఛాలెంజ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహించడం 'మేక్ ఇన్ ఇండియా' దిశగా సాగుతుందని కౌశల్ కిషోర్ అన్నారు.

రీసైకిల్ చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ వైపు దృష్టిని ఆకర్షిస్తూ, స్టార్టప్‌లు మరింత అభివృద్ధి చెందడానికి ఈ ఉత్పత్తుల గురించి మార్కెటింగ్ అవగాహన కల్పించడం చాలా ముఖ్యమైనదని అన్నారు. స్థానిక భాషలను ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల్లో తమ ఉత్పత్తులపై అవగాహన కల్పించాలని స్టార్టప్‌లకు ఆయన సూచించారు. ఎంఓహెచ్యూఏ చేత అమలు చేయబడిన స్వచ్ఛ భారత్ మిషన్ – అర్బన్ స్థానికంగా ఆవిష్కరించబడిన, అమలు చేయగల పరిష్కారాలు వ్యాపార నమూనాలను అవలంబించడానికి వ్యర్థ పదార్థాల నిర్వహణలో సర్క్యులారిటీని ప్రోత్సహించే ప్రయత్నంలో స్టార్టప్‌లకు ఆవిష్కరణ ప్రోత్సాహానికి ప్రత్యేక దృష్టిని అందిస్తుంది. ఈ దీర్ఘకాలిక విధానానికి అనుగుణంగా, ఎంఓహెచ్యూఏ జనవరి 2022 నుండి స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ పరిధిలో స్వచ్ఛతా స్టార్టప్ ఛాలెంజ్‌ను ప్రారంభించింది. ఏజెన్సీ ఫ్రాంకైస్ డి డెవలప్‌మెంట్, డీపీఐఐటీ సాయంతో దీనిని నిర్వహిస్తున్నారు. భారతదేశంలో వ్యర్థ పదార్థాల నిర్వహణ రంగం వ్యవస్థాపక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం సంస్థ అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ ఛాలెంజ్ లక్ష్యం. డిసెంబర్ 2021లో ప్రవేశపెట్టిన స్వచ్ఛ్ టెక్నాలజీ ఛాలెంజ్ ద్వారా ఎంఓహెచ్యూఏ ద్వారా బాటమ్స్–అప్ విధానాన్ని తీసుకుంది. టెక్నాలజీ ఛాలెంజ్ ఎన్జీఓలు, సీఎస్ఓలు, విద్యాసంస్థలు స్టార్టప్‌లతో సహా పారిశుధ్య రంగంలో పనిచేస్తున్న అన్ని వాటాదారుల నుండి ఎంట్రీలు పరిష్కారాలను ఆహ్వానించింది. టెక్నాలజీ ఛాలెంజ్‌లో స్టార్టప్‌ల నుండి పొందిన విజేత ఎంట్రీలు జనవరి 2022లో తదుపరి స్వచ్ఛతా స్టార్టప్ ఛాలెంజ్‌లో పాల్గొనడానికి అనుమతి ఉంటుంది. స్టార్టప్ ఛాలెంజ్ శానిటేషన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెక్టార్‌లోని సంస్థల నుండి నాలుగు కేటగిరీలలో ఎంట్రీలను కోరింది, అవి. (తి) సామాజిక చేరిక, (తితి) జీరో డంప్, (తితితి) ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (తిల) డిజిటల్ ఎనేబుల్‌మెంట్ ద్వారా పారదర్శకత. ఔత్సాహిక స్టార్టప్‌ల నుండి మొత్తం 244 ఎంట్రీలు అందాయి, వీటిలో 30 స్టార్టప్‌లు ప్రముఖ విద్యాసంస్థలు ఇంక్యుబేటర్లు, పరిశ్రమలు ప్రభుత్వ సంస్థల నుండి తీసిన 20 మంది సభ్యుల జ్యూరీ పూల్ ద్వారా షార్ట్‌లిస్ట్ అయ్యాయి. ఈ 30 స్టార్టప్ వ్యర్థాల విలువ గొలుసు పూర్తి స్పెక్ట్రమ్‌ను కవర్ చేస్తుంది, వ్యర్థాల సేకరణ కోసం ఆటోమేటెడ్ సొల్యూషన్ నుండి, వేరుచేయడం, రవాణా చేయడం విభిన్న రంగాలలో (ఎంఎస్డబ్ల్యూ, టెక్స్‌టైల్ వేస్ట్, అగ్రి ఒ ఫుడ్ వేస్ట్, నిర్మాణం ఒ కూల్చివేత వ్యర్థాలు) విస్తరించే విలువ జోడింపు వరకు. ఈ వ్యాపార నమూనాలు ప్రపంచ స్థాయిలో భారతదేశం రీసైక్లింగ్/అప్‌సైక్లింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తూ, రంగాన్ని నిర్వహించడం ద్వారా గౌరవప్రదమైన జీవనోపాధిని సృష్టించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. 30 మందిలో, మొత్తం టాప్ 10 విజేతలను గుర్తించారు. వీరిలో ప్రతి ఒక్కరు సీడ్ ఫండింగ్ డెడికేటెడ్ ఇంక్యుబేషన్ సపోర్టును ఫ్రెంచ్ టెక్ నుండి అందుకుంటారు, ఇది స్టార్ట్–అప్‌లను ప్రోత్సహించడానికి ఫ్రెంచ్ ప్రభుత్వ చొరవ.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఐదువేల మంది పోలీసులతో భద్రత



తిరుమల, సెప్టెంబర్ 22: శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో సుమారు 5వేల మంది పోలీసులతో భద్రతా కల్పిస్తున్నామని టీటీడీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నరసింహ కిషోర్ తెలిపారు. గురువారం ఆయన తిరుమలలో మీడియాతో మాట్లాడారు. రెండు సంవత్సరాల తరువాత బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా భక్తు లు పెద్ద సంఖ్యలో తిరుమలకు వచ్చే అవకాశముందని భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడిం చారు. మాడ వీధుల్లోకి భక్తులు సులభతరంగా వచ్చే విధంగా క్యూ లైన్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

హారతి సమయంలో అదనంగా భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఘాట్ రోడ్డుల లో ప్రత్యేకంగా టీంలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు. గరుడసేవ నాడు భక్తులు ఓపికగా నిరీక్షించి స్వామి వారిని దర్శించుకోవాలని తెలిపారు.

12 వేల వాహనాలు దాటిన తరువాత తిరుమలకు కార్లను అనుమతించబోమని ఆయన వెల్లడించారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాల్లో వాహనాలను పార్క్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30న మధ్యాహ్నం నుంచి ద్విచక్ర వాహనాలను తిరుమలకు అనుమతించడం లేదన్నారు

# ఒక్క అంగుళం కూడా అటవీ భూమి ఆక్రమణకు గురి కావొద్దు : మంత్రి ఐకే రెడ్డి



కుమ్రం భీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22: పోడు భూముల సమస్య పరిష్కారం తర్వాత ఒక్క అంగుళం అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్ పర్సన్ కోవా లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, కలెక్టర్, ఐటీడీఏ పీవో, జిల్లా ఎస్పీ, జిల్లా అటవీ అధికారులతో కలిసి మంత్రి పోడు భూముల జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో 140 విడుదల చేసిందని తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాలు అందించి, హక్కు కల్పించేందుకు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.

# సిరీస్ ఏ ఫండింగ్‌లో 15 మిలియన్ డాలర్లను సమీకరించిన భాన్జు




హైదరాబాద్, సెప్టెంబర్ 22: హైదరాబాద్ సంస్థ అయిన అంతర్జాతీయ గణిత (మ్యాథ్) అభ్యాస వేదిక భాన్జును 2020లో ప్రపంచంలో అత్యంత వేగవంతమైన మానవ (హ్యూమన్) కాలిక్యులేటర్‌గా గుర్తింపు పొందిన నీలకంఠ భాను ప్రకాష్ ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సంస్థ 15 మిలియన్ డాలర్లను సిరీస్ ఏ ఫండింగ్‌లో భాగంగా సమీకరించినట్లు వెల్లడించారు. ఈ రౌండ్ ఫండ్‌కు అంతర్జాతీయ పెట్టుబడుల సంస్థ, ఎయిట్ రోడ్స్ వెంచర్స్ నేతృత్వం వహించింది. ఈ రౌండ్‌లో మరో అంతర్జాతీయ ఇన్వెస్టర్ బీ క్యాపిటల్ సైతం పెట్టుబడులు పెట్టింది. ఈ సమీకరించిన నిధులను తమ సాంకేతిక మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడంతో పాటుగా అసాధారణ విద్యార్థి అభ్యాస అనుభవాలను సృష్టించేందుకు, మరింత ఆసక్తికరంగా, ఫలితాలను లక్ష్యంగా చేసుకున్నకంటెంట్‌తో తమ గణిత పాఠ్యాంశాలు (మ్యాథ్ కరిక్యులమ్)ను బలోపేతం చేసేందుకు భాన్జు ను వినియోగించనుంది.

భాన్జు వ్యవస్థాపకులు అండ్ సీఈవో నీలకంఠ భాను. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా గుర్తింపు పొందారు. ఈ ఫండింగ్ గురించి వేగవంతమైన హ్యూమన్ కాలిక్యులేటర్ అండ్ భాన్జు సీఈఓ నీలకంఠ భాను మాట్లాడుతూ సరైన అభ్యాస పద్ధతులతో గణితాన్ని అభ్యసించే సామర్థ్యం మన దేశంలో ప్రతి చిన్నారికీ ఉందని తాను నమ్ముతున్నానన్నారు. తన గణిత పాఠ్యాంశాలు, విద్యార్థులకు గణితమంటే ఉన్న భయాన్ని పోగొట్టడంతో పాటుగా సైన్స్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో కెరీర్‌లను ఎంచుకునేలా వారికి స్ఫూర్తినందిస్తుందన్నారు. భారతదేశంలో ఆర్యభట్ట మొదలు రామానుజన్ నుంచి శకుంతల దేవి వరకూ గణిత మేధావులెందరో ఉన్నారన్నారు. భాన్జు గణిత కోర్సులతో, ప్రతి విద్యార్థి సరైన మార్గంలో గణితం అభ్యసించడం ప్రారంభించడం మాత్రమే కాదు, ఆ గణితాన్ని అభిమానిస్తారన్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి

కరీంనగర్, సెప్టెంబర్ 22 (నేటినిజం ప్రతినిధి): ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందిన తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఈ విషాదకర సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచరాజ్ పల్లి సమీపంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంథని మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన అడ్డూరి వంశీ (22) విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేయించడానికి ట్రాక్టర్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కూచరాజుపల్లి సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడటంతో వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మౌనం పాటించి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

### జర్నలిస్టు మహేందర్ రెడ్డి కి ఘన నివాళి



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22:(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి చెందిన దురిశెట్టి మహేందర్ రెడ్డి (48) జర్నలిస్టు గురువారం రోజున అకాల మృతికి గురయ్యాడు. మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజిగిరి శ్రీనివాస్ గంగుల రాంగోపాల్, లాయక్ పాషా, జిల్లా అధ్యక్షులు రాచర్ల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి తీగల మల్లికార్జున్, వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మహేందర్ రెడ్డి మృతి పట్ల తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ లో మహేందర్ రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం, సానుభూతి వ్యక్తపరుస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ వరద గేట్ల మూసివేత

నిజామాబాద్, సెప్టెంబర్ 22: ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతి తగ్గడంతో ఎస్సారెస్పీ గేట్లను మూసివేసి గోదావరిలోకి నీటి విడుదల నిలిపి వేసినట్లు ఏఈఈ వంశీ తెలిపారు. వరద కాలువకు సాయంత్రం 4 గంటలకు మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సీజన్‌లో ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి 404 టీఎంసీల వరద వచ్చి చేరిందన్నారు. ఎస్కేప్ గేట్ల నుంచి గోదావరిలోకి 5,500, కాకతీయ కాలువకు 2,500, వరద కాలువకు 3వేలు, లక్ష్మీకి 200, సరస్వతీకి 100 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నదని వివరించారు.

ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి 81 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం1091.00 అడుగులు (90.313 టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 1090.30 అడుగుల (86.461 టీఎంసీలు) వద్ద ఉందని ఆయన తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



హైదరాబాద్, సెప్టెంబర్ 22: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వేడుకలు నిర్వహిస్తుందని టీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు ఇచ్చే ప్రత్యేక గౌరవాన్ని మరింత ఇనుమడింపచేసేలా కులమతాలకు అతీతంగా బతుకమ్మ కానుకలు అందించడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

బుధవారం యూ సుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, శ్రీనగర్‌కాలనీ డివిజన్‌లలో కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, సీఎన్ రెడ్డి, దేదీప్య విజయ్‌లతో కలిసి ఎమ్మెల్యే గోపీనాథ్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపీనాథ్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగకు ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టలు అందించే ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగకు కులమతాల తారతమ్యం లేకుండా మహిళలందరికీ బతుకమ్మ కానుకలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 85 వేల మంది మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డీఎంసీ ఎ.రమేష్, డీపీఓ హిమబిందులతో కలిసి ఆయా వార్డులలో బతుకమ్మ కానుకలు పంపిణీ చేశారు. యూసుఫ్‌గూడలో జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌దాస్, కల్యాణి, ఖైసర్ జహాన్, గీతా గౌడ్, సత్యనారాయణ, వేణుగోపాల్, స్రవంతి, అరుణ, పాల్గొన్నారు. రహ్మత్‌నగర్‌లో జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మన్సూర్, నాగరాజు, నజీర్, నందు, రవిశంకర్, జగన్, విలియం, రమ.. వెంగళరావునగర్ డివిజన్‌లో నాయకులు పాల్గొన్నారు. శ్రీనగర్‌కాలనీలో డివిజన్ అధ్యక్షుడు అప్పూఖాన్, తన్నూఖాన్, మధు, సంతోష్, చిన్నబాబు, మారుతీ, నర్సింగ్, శివ, నాగమణి, అంబిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షుడిగా జగన్ ఐదేండ్లే ఉంటారు : క్లారిటీ ఇచ్చిన సజ్జల

అమరావతి, సెప్టెంబర్ 22: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జగన్ టెన్యూర్‌పై వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి క్లారిటీ ఇచ్చారు. పార్టీ అధ్యక్షుడిగా ఆయన ఐదేండ్లే ఉంటారని చెప్పారు. జీవితకాలం అధ్యక్ష పదవిని చేపట్టేందుకు జగన్ తిరస్కరించారని ఆయన తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవికి ఎవరూ శాశ్వతంగా ఉండరని, దీనిపై ప్రజలకు మీడియా ద్వారా వివరణ ఇవ్వాలని కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం వైసీపీ ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన విషయం తెలిసిందే.

వైసీపీ అధ్యక్షుడిగా ప్రస్తుతానికి జగన్ ఉంటారని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నిజానికి పార్టీ శాశ్వత అధ్యక్ష పదవిని స్వీకరించడం జగన్‌కు సుతారమూ ఇష్టం లేదని, అందుకే ఆ పదవిని చేపట్టేందుకు జగన్ తిరస్కరించారని చెప్పారు. అందుకే శాశ్వత అధ్యక్షుడి అంశం ప్లీనరీ మినిట్స్‌లోకి ఎక్కలేదని తెలిపారు. అందువల్ల పార్టీకి శాశ్వత అధ్యక్షుడు ఎవరూ లేరని పేర్కొన్నారు.

జగన్ శాశ్వత అధ్యక్షుడిగా అంగీకరించకపోవడంతో ఆయన ఐదేండ్ల కాలానికి మాత్రమే ఆ పదవిలో ఉంటారని సజ్జల తెలిపారు. ఆ తర్వాత తిరిగి ఎన్నిక జరుగుతుందని చెప్పారు. ఇదే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి తెలిపినట్లు సజ్జల వెల్లడించారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం అడిగిన మాట వాస్తవమేనని, అందుకు సంబంధించి వివరణను కమిషన్ కు పంపామని సజ్జల తెలిపారు.

# వన్యప్రాణి పార్క్ ఉద్యోగిపై 16 అడుగుల మొసలి దాడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: వన్యప్రాణి పార్క్ ఉద్యోగిపై లైవ్ షోలో మొసలి దాడి చేసిన ఘటన దక్షిణాఫ్రికాలో వెలుగుచూసింది. 16 అడుగుల మొసలి జూకీపర్‌పైకి దూసుకురావడంతో అతడు గాయపడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ భయానక ఘటన క్వజులు నటాల్ ప్రావిన్స్‌లో సెప్టెంబర్ 10న జరిగింది.ఘటన వివరాలను వైల్డ్ హార్ట్ వైల్డ్‌లైఫ్ ఫౌండేషన్ ఫేస్‌బుక్ పోస్ట్ చేసింది. రెండు మొసళ్లున్న ప్రదేశంలో జూకీపర్ సీన్ లి క్లస్ లైవ్‌షోలో భాగంగా హన్నిబల్ అనే మొసలిపై కూర్చుండగా ఒక్కసారిగా అది రెచ్చిపోయింది. గత 30 ఏండ్లుగా ఆయన హన్నిబల్ బాగోగులు చూస్తున్నారు. హన్నిబల్‌పై ఉద్యోగి కూర్చున్న వెంటనే అది తలను వెనక్కితిప్పి దాడి చేసి పంటితో గాయపరిచింది.

దాంతో అతడు పరుగున దాని పట్టు నుంచి తప్పించుకునేందుకు పరిగెత్తడం కనిపించింది. ఈ క్రమంలో లి క్లస్‌కు గాయాలయ్యాయి. వన్యప్రాణి పార్క్ ఉద్యోగిపై దాడి చేసిన 16 అడుగుల మొసలి బారి నుంచి అతడు తప్పించుకున్నాడని ఈ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియోపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన లభించింది. కొందరు జూకీపర్‌పై సానుభూతి చూపగా క్రూర మృగాల పట్ల జాగ్రత్తగా ఉండాలని మరికొందరు నెటిజన్లు హెచ్చరించారు.

# కేసీఆర్ సీఎం అయ్యాకే మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యత : ఉప్పల శ్రీనివాస్ గుప్తా




హైదరాబాద్, సెప్టెంబర్ 22: కేసీఆర్ సీఎం అయిన తర్వాత మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్ కర్మాన్ ఘాట్ లోని ఎన్బీఆర్ కన్వెన్షన్ హాల్లో భాగ్యనగర్ మహిళ సంఘం నూతన ఫౌండర్ టీమ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈసందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ? గతంలో ఉన్న ప్రభుత్వాలు మహిళలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన తర్వాత ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ, అన్ని రంగాల్లో సముచిత స్థానం ఇస్తూ రాజకీయపరంగా మహిళలకు పదవులు మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, సత్యవతి రాథోడ్, జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్లుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా అనేక రకాలైన పదవులు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. భాగ్యనగర్ మహిళా సంఘం వారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ ద్వారా అన్ని విధాలుగా ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఉప్పల నిర్మల, జనరల్ సెక్రెటరీ ప్రశాంతి గుప్తా, ట్రెజరర్ పావని, రాజశ్రీదేవి, శ్రీవాణి చౌదరి, శైలజ, సత్యకుమారి, పద్మా రెడ్డి, సరోజ, భారతమ్మ, విజయలక్ష్మి, శారద, విజయలక్ష్మి, రామలక్ష్మి, వరలక్ష్మి, రూప, సుమలత, జయంతి, మంజుల, అనురాధ, ధనలక్ష్మి, శోభారాణి, కళ్యాణి, విమల రెడ్డి, అనిత, విజయలక్ష్మి, రూప, జాగృతి, కిరణ్మయి, రాజేశ్వరి, గిరిజ, మహిళా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎమ్ కింద హైపర్ టెన్షన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున చొరవ తీసుకున్నందుకు ఐక్యరాజ్యసమితి అవార్డులను గెలుచుకున్న భారత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: అధిక రక్తపోటు నివారణ దిశగా చేస్తున్న ప్రయత్నాలకు గణనీయమైన విజయం గుర్తింపుగా, జాతీయ ఆరోగ్య మిషన్ కింద పెద్ద ఎత్తున హైపర్ టెన్షన్ నివారణ జోక్యమైన "ఇండియా హైపర్ టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ (ఐహెచ్ సిఐ)"కు భారతదేశం ఐక్యరాజ్యసమితి అవార్డును గెలుచుకుంది.

భారతదేశ ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అసాధారణమైన కృషి చేసినందుకు ఐహెచ్ సిఐ గుర్తింపు పొందింది.

ఆరోగ్య సంరక్షణ చొరవను అభినందిస్తూ, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఒక ట్వీట్ లో "అందరికీ ఆరోగ్యం , శ్రేయస్సును అందించాలన్న నిర్ధారించడానికి ఐహెచ్సిఐ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాన్ని ఐహెచ్ సిఐ బలోపేతం చేసింది" అని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన, ఫిట్ ఇండియా నిర్మాణానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు.

నేషనల్ హెల్త్ మిషన్ కింద ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో పెద్ద ఎత్తున హైపర్ టెన్షన్ జీనివారణ జోక్యాన్ని కలిగి ఉన్న "ఇండియా హైపర్ టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ (ఐహెచ్ సిఐ)" కు గాను భారతదేశం యు ఎన్ అవార్డును గెలుచుకుంది.

అందరికీ ఆరోగ్యం , స్వస్థతను ధృవీకరించాలనే ప్రధాన మంత్రి ఏ నరేంద్ర మోదీ జీ లక్ష్యాన్ని ఐహెచ్ సిఐ బలోపేతం చేసింది.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), రాష్ట్ర ప్రభుత్వాలు ,ప్రపంచ ఆరోగ్య సంస్థ–ఇండియా సహకార చొరవతో ఐహెచ్ సిఐ 2022 ఐక్యరాజ్యసమితి ఇంటర్ ఏజెన్సీ టాస్క్ ఫోర్స్, ,డబ్ల్యూహెచ్ వో స్పెషల్ ప్రోగ్రామ్ ఆన్ ప్రైమరీ హెల్త్ కేర్ అవార్డ్ లను 2022 సెప్టెంబర్ 21న అమెరికాలోని న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సైడ్ ఈవెంట్ లో గెలుచుకుంది. ఈ అవార్డు (తి) నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సి డి లు) ను నిరోధించడం , నియంత్రించడం (తితి) ఇంటిగ్రేటెడ్ పీపుల్ సెంట్రిక్ ప్రైమరీ కేర్ అందించడం లో భారతదేశ అసాధారణ నిబద్ధత , కార్యాచరణకు గుర్తింపు.

ఎన్ సిడిల నిరోధం నియంత్రణలో బహుళ రంగాల అప్రోచ్ , బహుళ రంగాల చర్య, ఎన్ సిడిల నివారణ, నియంత్రణ కోసం ప్రాథమిక సంరక్షణ, సంబంధిత సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డిజిలు) పై ప్రదర్శించిన ఫలితాలతో బహుళ సెక్టోరల్ అప్రోచ్ ఉన్న సంస్థను ఐక్యరాజ్యసమితి టాస్క్ ఫోర్స్ గుర్తించింది.

భారతదేశంలో ప్రతి నలుగురు వయోజనులలో ఒకరికి అధిక రక్తపోటు ఉందనే వాస్తవం నుండి ఈ చొరవ ప్రాముఖ్యతను నిర్ణయించవచ్చు. ప్రాథమిక సంరక్షణ వ్యవస్థ స్థాయిలో హైపర్ టెన్షన్ నియంత్రణ గుండెపోటు, స్ట్రోక్ మూత్రపిండాల వైఫల్యాల వల్ల సంభవించే మరణాలను తగ్గించడానికి దోహదపడుతుంది.

ఐహెచ్ సిఐ జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ సేవల వ్యవస్థ, హైపర్ టెన్షన్ కంట్రోల్ జోక్యాలను బలోపేతం చేయగలిగింది. ఇంకా ఆరోగ్య సంరక్షణతో జనాభా ఆధారిత స్క్రీనింగ్ చొరవ మధ్య సంబంధాలను మెరుగుపరచగలిగింది. ఈ చొరవను 2017 లో ప్రారంభించారు. 23 రాష్ట్రాల్లోని 130 కి పైగా జిల్లాలను కవర్ చేయడానికి దశలవారీగా విస్తరించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్ నెస్ సెంటర్లు (హెచ్ డబ్ల్యుసిలు) సహా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హైపర్ టెన్షన్ తో బాధపడుతున్న 34 లక్షల మందికి పైగా చికిత్స పొందుతున్నారు.

ఆరోగ్య వ్యవస్థలో ప్రాజెక్ట్ వ్యూహాలు సులభంగా స్కేలబుల్ గా ఉంటాయి. సరళమైన ఔషధ–మోతాదు–నిర్దిష్ట ప్రామాణిక చికిత్సా ప్రోటోకాల్, తగిన పరిమాణంలో ప్రోటోకాల్ ఔషధాలను ధృవీకరించడం, అనుసరణీయతతో సంరక్షణ వికేంద్రీకరణ, హెల్త్ వెల్ నెస్ సెంటర్ల వద్ద ఔషధాల రీఫిల్స్ మొత్తం ఆరోగ్య సిబ్బందిని భాగస్వామ్యం చేసే టాస్క్ షేరింగ్ , ఫాలో–అప్ ,ఇంకా రక్తపోటు నియంత్రణ కోసం ప్రతి రోగిని ట్రాక్ చేయగల శక్తివంతమైన రియల్ టైమ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి వ్యూహాలు ఉన్నాయి. ఐహెచ్ సిఐ కింద, చికిత్స పొందిన వారిలో దాదాపు సగం మందికి రక్తపోటు నియంత్రణలో ఉంది.

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ డయాబెటిస్ , కార్డియోవాస్కులర్ డిసీజ్ అండ్ స్ట్రోక్ (ఎన్ పిసిడిసిఎస్ ) నిరోధం , నియంత్రణ కార్యక్రమం (ఎన్ పిసిడిసిఎస్ ) ను ఐహెచ్ సిఐ సమన్వయం చేస్తుంది. ఐ.హెచ్.సి.ఐ. నిరంతర సంరక్షణ దిశగా "ఆయుష్మాన్ భారత్" కార్యక్రమానికి ఊతమివ్వడం ద్వారా భారత ప్రభుత్వ లక్ష్యాల సాధనను వేగవంతం చేస్తుంది.

# గిరిజన, గిరిజనేతరులకు న్యాయం కల్పించడంతో పాటు అడవులు సంరక్షణ, పునర్జీవనానికి శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి




మెదక్, సెప్టెంబర్ 22 : నేటినిజం (ప్రతినిధి):ఎన్నో ఏళ్లుగా పోడు భూములను సాగు చేస్తూ అటవీ హక్కు పత్రాలు పొందని గిరిజన, గిరిజనేతరులకు న్యాయం కల్పించడంతో పాటు అడవులు సంరక్షణ, పునర్జీవనానికి శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 85 గ్రామాలలో 7,740 ఎకరాలకు సంబంధించి 4,503 క్లైయిమ్ లు స్వీకరించి ఆన్ లైన్ లో పొందుపరిచామని అన్నారు. కాగా 85 గ్రామ పంచాయితీలలోని 140 హాబిటేషన్ లలో 4,606 ఎకరాలకు సంబంధించి 2,776 క్లైయిమ్ లు సకాలంలో వచ్చిన ఆన్ లైన్ గ్రామ వివరాలు కనిపించక పొందుపరచలేకపోయారని అన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలు మండలాల వారీగా ఏం.పి.డి.ఓ.లకు అందించవలసినదిగా అటవీశాఖాధికారికి సూచించారు. రెవిన్యూ, పంచాయత్ రాజ్, అటవీశాఖలు సమన్వయం చేసుకుంటూ ఏం.పి .డి.ఓ.లు గ్రామా స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని 2005 కంటే ముందు నుండి అన్యాక్రాంతంగా పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులను, మూడు తరాలు అనగా 75 సంవత్సరాలనుండి పోడు భూములను సాగుచేస్తున్న గిరిజనేతరులకు సంబంధించిన క్లైయిమ్ లను గ్రామ స్థాయి కమిటీలో క్లైయిమ్ దారు సమక్షంలో క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని, ఆయా స్థాయి కమిటీలో తీర్మానాలను, రిజిస్టర్లను పక్కాగా నమోదు చేయాలన్నారు. అటవీ భూములలో పోడు వ్యవసాయం ఎప్పటి నుండి జరుగుతుందన్న విషయాన్ని శాస్త్రీయంగా నిర్ధారించేందుకు శాటిలైట్ మ్యాపుల ప్రకారం సాంకేతికతతో జి.పి .ఎస్. సిస్టం ద్వారా డిజిటల్ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి పక్కాగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.

భూమే జీవనాధారంగా బ్రతుకుతున్న వాళ్లకు పట్టాలిచ్చి గట్టుకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, తద్వారా వారికి రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు అందుతాయని అన్నారు. కాబట్టి మండల పరిషద్ అధికారులు ఫారెస్ట్ రేంజ్ అధికారులతో టై–అప్ చేసుకొని నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం డిజిటల్ సర్వే నిర్వహించి, గ్రామాల నుండి తీర్మానాలు పంపాలని సూచించారు. పోడు భూములు సాగు చేస్తున్న నిజమైన గిరిజన, గిరిజనేతరులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలు అందించడంతో పాటు, ఇకముందు అటవీ భూములు ఆక్రమణలు జరుగకుండా, వాటి పునర్జీవనానికి అటవీ రక్షణ చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.

అడవులు క్షీణించడం వల్ల మానవమనుగడకే ప్రమాదం పొంచివుంది కాబట్టి భవిష్యత్తులో ఒక్క అంగుళం అటవీ ప్రాంతం కూడా అన్యాక్రాంతం చేయమని ప్రజలలో అవగాహన కలిగించాలని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తుందని తెలపాలని అన్నారు. బాధ్యాతాయుతమైన అధికారులుగా త్వరగా పోడు భూములను సర్వే చేసి గిరిజన, గిరిజనేతరులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్,నరసాపూర్ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్, ఆస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, అదనపు ఎస్పీ బాలస్వామి, డిఎస్పీలు, జిల్లా పరిషద్ సీఈఓ శైలేష్, డిఆర్ డివో శ్రీనివాస్, డి.ఎఫ్.ఓ. రవి ప్రసాద్, ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కేశూరాం, ఏం.పి .డి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస సేతు నిర్మాణ పనులను పరిశీలించిన టీటీడీ ఈఓ



తిరుపతి జిల్లా , సెప్టెంబర్ 22: జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ నిర్మాణ పనులను టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి గురువారం పరిశీలించారు. అధికారులతో వచ్చిన ఆయన ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ధర్మారెడ్డి వెంట కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం కారణంగా గత కొంతకాలంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. తిరుమల స్వామి వారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఈ సేతును ప్రారంభించేందుకు అధికారులు నిర్ణయించారు.

తిరుపతి నగరంలోని కరకంబాడి మార్గం నుంచి లీలామహల్ సర్కిల్ మీదుగా కపిలతీర్థం రోడ్డులోని వాసవి భవన్ వరకు నిర్మిస్తున్న శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నెల 27వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు అవసరమైన పనులను 26వ తేదీకల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్, టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధులకు ఈఓ ధర్మారెడ్డి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, జాయింట్ కలెక్టర్ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ కుమారి అనుపమ అంజలి, టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామితోపాటు అదనపు ఎస్పీలు, డిఎస్పీలు కూడా పాల్గొన్నారు. సేతు నిర్మాణంతో కరకంబాడి నుంచి వాసవి భవన్ వరకు ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ట్రాఫిక్ పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వృద్ధుడుని కాపాడి కడుపు నింపిన వైరా ఎస్సై

### – ఎస్ఐ కి పలువురు ప్రశంసలు



ఖమ్మం, సెప్టెంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): కుటుంబం నిరాధారణకు గురై ఆత్మహత్యకు పాల్పడేందుకు పాల్వంచ నుండి వైరా చేరుకొని వైరా రిజర్వాయర్ లో ఆత్మహత్యకు పాల్పడుతున్న ఓ వృద్ధుడిని కాపాడి కడుపు నింపి అన్నం ఫౌండేషన్ కు తరలించిన వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సంజయ్ నగర్ కు చెందిన గొల్లపూడి రంగయ్య నవభారత్ విశ్రాంత ఉద్యోగి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైంది. ఈ నేపథ్యంలో రంగయ్య కూతురు వద్ద నివసిస్తున్నాడు. గత నాలుగు సార్లు రంగయ్యను చంపేందుకు కూతురు కుమారుడు ప్రయత్నిస్తున్నారని రంగయ్య ఆరోపిస్తున్నాడు. తన సంపాదనంతా సొంత ఇంటి కోసం కేటాయించానని వచ్చిన పెన్షన్ డబ్బులు సుమారు 6, లక్షలు ఇద్దరికీ సమనంగా పంచనని ఇంటిని చేరి సగం పంపకాలు జరిపానని తెలిపారు. గత మూడు రోజులుగా సాయిబాబా సమీపంలో ఉన్నానని ఓ మహిళ ఆదరించిందని గుర్తు తెలియని దుండగులు తన వద్ద ఉన్న వెయ్యి రూపాయలు అపహరించారని తెలిపారు. రోడ్డుపై నడుస్తూ రిజర్వాయర్ వద్దకు ఆత్మహత్యకు పాల్పడేందుకు వెళుతుండగా వైరా కానిస్టేబుల్ దుగ్గి దేవర నరసింహారావు, విషయం తెలుసుకుని పోలీస్ స్టేషన్కు తరలించి విషయం ఎస్ ఐ దృష్టికి తీసుకు వెళ్లారు. విషయం తెలుసుకొని చాలించిన వీర ప్రసాద్ వెంటనే భోజనం చేయించి అన్నం ఫౌండేషన్ చైర్మన్ పారా లీగల్ వాలంటీర్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వాహనంలో వైరా పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అన్నం సేవా పౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం తగదని అన్నారు. విషయాన్ని జిల్లా జడ్జి దృష్టికి తీసుకువెళ్లి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐ శాఖమూరి వీర ప్రసాద్ ను అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ఐ వెంట సిబ్బంది రంగారావు, నరసింహారావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, విజయ్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సండ్రకు అఖండ స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

ఖమ్మం, సెప్టెంబర్ 22: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు ఆసరాపింఛన్ గుర్తింపు కార్డులను, కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సత్తుపల్లి శాసనసభ్యులు వెంకట వీరయ్య లబ్ధిదారులకు గ్రామ గ్రామాన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా కార్యక్రమంలో భాగంగా వేంసూరు మండలం, వెంకటాపురం గ్రామనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి భారీ బతుకమ్మలతో మేళ తాళాలతో గ్రామ ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. అనంతరం లబ్ధిదారులకు ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులను కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, చీరను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ పేదింటి ఇంటి ఆడబిడ్డల పెళ్లి కానుకగా ప్రభుత్వ సహాయం అందించాలని మొట్టమొదటి ఆలోచన వచ్చిన ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు అన్నారు.



